# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,14 జూన్ 2024

1


## ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసిన బిజెపి నేత కపర్ధి



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** గన్నవరం విమానాశ్రయంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఎంపిక చేసిన బిజెపి ,తెలుగుదేశం, జనసేన నేతల బృందంతో స్వయంగా కలుసుకుని నమస్కరించి పరిచయం చేసుకునీ మాట్లాడే గొప్ప అవకాశం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌జి కల్పించారని మచిలీపట్నం పార్లమెంట్ ఇన్‌చార్జ్ ఉన్నమట్ల కపర్ధి తెలిపారు.

ఈ సందర్భంగా నరేంద్ర మోడీ చిరునవ్వుతో జోడించి నమస్కరిస్తూ ఉన్న నా రెండు చేతులును ఆయన రెండు చేతులతో పట్టుకొని అనంతరం భుజం తట్టి అభినందించారన్నారు. తిరిగి వెళ్లే సందర్భంగా ఆయనతో ఆంగ్లంలో మాట్లాడుతూ వికసిత్ భారత లక్ష్యంగా ప్రజా ఆశీర్వాదంతో మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలిపానన్నారు.

## మంత్రి వాసంశెట్టిని కలిసిన శెట్టిబలిజ యువసేన



**నరసాపురం,మేజర్ న్యూస్ :** మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని శెట్టిబలిజ యువసేన టీమ్ విజయవాడలో గురువారం మర్యాదపరకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుబ్బల రాజేష్, గుత్తుల వాసు, గుబ్బల సూర్య చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం చంద్రబాబుని కలిసిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

**ఏలూరు,మేజంన్యూస్:**రాష్ట్రముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడుని ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ గురువారం సెక్రటేరియట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. నారా చంద్రబాబు నాయుడు సెక్రటేరి యట్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పుష్పగుచ్ఛాన్ని అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

# చంద్రబాబు యుక్తి, పవన్ పవర్‌తో కూటమి ఘన విజయం

**- మంత్రి డా.నిమ్మల రామానాయుడు**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**రాష్ట్ర పౌరసరఫరాలు, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ నిమ్మల రామానాయుడు గురువారం పట్టణానికి తొలిసారిగామంత్రిహోదాలో విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్‌కు తాడేపల్లిగూడెం చరిత్రలో కనీవినీ ఎరుగని మెజార్టీనిచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేస్తాం అన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేయడం విశేషం కూటమి విజయం చంద్రబాబు యుక్తి, పవన్ పవర్ అంతే ఉంది. గత పాలకులు ప్రజలు పట్ల వ్యవహరించిన తీరు వల్ల వారు అడ్రస్ లేకుండా ఓడించారని నిమ్మల అన్నారు. వరి,ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. రాబోయే ఎన్నికల్లో ప్రస్తుత మెజార్టీ కంటే అత్యధిక మెజారిటీకి కృషి చేస్తాం ఎటువంటి లూటీ లేకుండా ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తాం అని పేర్కొన్నారు.

**ప్రజల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే బొలిశెట్టి**

ప్రజల సంక్షేమం కోసం పని చేస్తాం, అధికారులతో పనిచేయిస్తాం. మంత్రులు దుర్గేష్, రామానాయుడు సహకారంతో అభివృద్ధి చేస్తాం. అందరిని కలుపుకొని ముందుకు సాగుదాం అని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్రావు, గూడెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి,బిజెపి జిల్లా కన్వీనర్ ఈతకోట తాతాజీ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితులు,గిరిజనులు, బడుగులుపై జరుగుతున్న దాడులపై ఫిర్యాదు చేయండి

**ఏపీ ఎస్‌సి కమిషన్ మెంబర్ ఆనంద్ ప్రకాష్‌కు మాజీ సీఎం జగన్ సూచన**




**ఏలూరు,సూర్యబ్యూరో :** రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, బడుగు బలహీనవర్గాల వారిపైఎన్నికల అనంతరం జరుగుతున్న హింసాత్మక ఘటనలపై జాతీయ ఎస్‌సి,ఎస్‌టి కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి సూచించారు. తాడేపల్లిలో గురువారం ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద ప్రకాష్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈసందర్భంగాజగన్ మాట్లాడు తూ, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, ఎన్నికల ఫలితాలు అనంతరం మరింత హింస పెరిగిందని, వైయస్సార్‌సిపి నాయకులను, అందులోనూ దళితులు, గిరిజనులు,బలహీన వర్గాల వారిని టార్గెట్ చేసుకొని దాడులు చేస్తున్నారని తెలిపారు.ఎస్‌సికమిషన్‌రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ కనుక కేంద్ర కమిషన్‌కు,ఇతర రాజ్యాంగ వ్యవస్థలకు ఫిర్యాదులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆనంద్ ప్రకాష్ మాట్లాడుతూ ఎస్‌సి కమిషన్ ఈ చర్యలను చూస్తూ ఊరుకోదని, ప్రభుత్వాన్ని వివరణ కోరతామని, సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంటుందని అన్నారు.దాడులకు బాధ్యులైనవారినికఠినంగా శిక్షించకపోతే పోలీసులు, అధికారులపై కూడా కేంద్ర ఎస్‌సి,ఎస్‌టి కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని,ఇప్పటికే ప్రాథమికంగా ఈ మేరకు లేఖ కూడా రాశామని ఆనంద ప్రకాష్ వెల్లడించారు.

## ఎమ్మెల్యే బడేటి చంటిని సత్కరించిన వాకర్స్ సభ్యులు




**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక బడేటి చంటి కార్యాలయం నందు ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియం మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాసనసభ్యులు బడేటి చంటిని కలిసి వారికి దుస్సాలువతో, బొకేలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అధ్యక్షులు ఎం అక్బర్ మాట్లాడుతూ ఈసారి ఎన్నికలలో వాటర్ లందరూ కూడా దేశ విదేశాల నలుమూలల నుండి విచ్చేసి తమ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టారని కొనియాడారు. సెక్రెటరీ పత్తిపాటి నాగ విఘ్నేశ్వర రావు ఎంజిఎఫ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేని అల్లూరి సీతారామరాజు స్టేడియం ఒక్కసారి సందర్శించి అభివృద్ధికి సంబంధించి కృషి చేయమని కోరగా వారు వెంటనే స్పందించి నేను మీ గ్రౌండ్ కి వస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ మాధవరావు,ఎస్.కె సత్తార్, జంపా సూర్యనారాయణ, కొమ్మ నాగరాజు, గంగరాజు, రామలింగేశ్వరరావు, సాంబశివరావు, గొంతిన రామకృష్ణ ,భౌరోతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను కలిసిన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి బుధవారం అర్ధరాత్రి పాలకొల్లు వచ్చిన డాక్టర్ నిమ్మల రామానాయుడుకు ఘన స్వాగతం లభించింది.ఆయన గురువారం ఉదయం నందమూరి గరువు లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆచంట,భీమవరం,ఉండి, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, పులపర్తి రామాంజనేయులు,కనుమూరి రఘురామకృష్ణంరాజు, బొలిశెట్టి శ్రీనివాస్, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు నాయుడు, తాడేపల్లిగూడెం టిడిపి ఇంచార్జ్ వలవల బాబ్జిలను మంత్రి రామానాయుడు వేర్వేరుగా వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. వీరికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాన్ని అందించి సత్కరించారు. భవిష్యత్తులో అందరి సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని మీరు కూడా తనకు సహకారం అందించాలని కోరారు. మంత్రి రామానాయుడును సత్కరించి వారు శుభాకాంక్షలు తెలిపారు.

## మద్యం మత్తులో ఇరువురి మధ్య ఘర్షణ ఒకరి హత్య





**తణుకు,మేజర్‌న్యూస్ :** తణుకు మండలం దువ్వ గ్రామంలోని ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద దుర్ఘటన. పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన కౌరు భాస్కరరావు (40),దువ్వ గ్రామానికి చెందిన కాకిరామకృష్ణ మధ్య వాగ్వాదం జరిగింది. మోటారు సైకిల్‌పై వెళ్లిపోతున్న భాస్కరరావును గాజుపెంకుతో రామకృష్ణ చాతీ భాగంలో పొడవగా బండిపై కొద్దిదూరం వెళ్లిన తర్వాత కిందపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. చికిత్స నిమిత్తం తణుకుప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపు భాస్కరావు మృతి చెందాడు.సంఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించిన తణుకు రూరల్ సీఐ జీవీవీనాగేశ్వరరావు,ఎస్సై కె.చంద్ర శేఖర్ కేసు నమోదు చేసి నిందితుడు కాకి రామకృష్ణ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# 29న జాతీయ లోక్ అదాలత్

**- జూలై 27 నుండి ఆగస్టు 3వరకు సుప్రీంలో ప్రత్యేక లోక్ అదాలత్**




**ఏలూరు,మేజర్ న్యూస్:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఆదేశాల ప్రకారం జూన్ 29న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఏ.మేరీ గ్రేస్ కుమారి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సంయుక్తంగా గురువారం ఏలూరు కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ సేవాధికార సంస్థ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఏ.మేరీ గ్రేస్ కుమారి మాట్లాడుతూ జూన్ 29వ తేదిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ఈ జాతీయ లోక్ ఆదాలత్ నందు రాజీయోగ్యమైన కేసులకు ఇరుపక్షాలకు మధ్యవర్తిత్వం ద్వారా ప్రీ సిటింగ్ లోక్ అదాలత్‌ను ప్రతిరోజు ఉదయం 10.30 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు న్యాయ సేవాధికార సంస్థ మొదటి అంతస్తు నందు నిర్వహిస్తున్నామని కావున రాజీ పడదలుచుకున్న కక్షిదారులు వారి యొక్క కేసు వివరాలతో స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని సంప్రదించవచ్చని సూచించారు. అలాగే ఇతర ప్రాంతాల్లో నివసించేవారు ఆన్ లైన్ ద్వారా మధ్యవర్తిత్వం నిర్వహించి రాజీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే నెల జూలై 27వ తేదీ నుండి ఆగస్టు 3వ తేదీ వరకు సుప్రీంకోర్టు నందు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని ఈ లోక్ అదాలత్ నందు రాజీ యోగ్యమైన కేసులను గుర్తించి సంబంధిత కోర్టుల ద్వారా నోటీసులు జారీ చేయడం జరుగుతుందని వివరించారు.

## మంత్రి నిమ్మలకు శుభాకాంక్షలు తెలిపిన నాయుడు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పాలకొల్లు అసెంబ్లీ నుండి మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై అత్యధిక మెజార్టీ సాధించిరాష్ట్ర మంత్రివర్గంలో స్థానం సంపాదించిన నిమ్మల రామానాయుడుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ కరోనా లాంటి కష్ట కాలంలో మరణించిన వ్యక్తిని స్మశానానికి తీసుకు వెళ్లేందుకు డ్రైవర్ కూడా రాకపోతే రామానాయుడు ట్రాక్టర్ డ్రైవ్ చేసుకుంటూ స్మశానానికి చేర్చారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల్లోను, వరదల్లోనూప్రాణాలకు తెగించి ప్రజలు బాగోగులు తెలుసుకునేందుకు రామానాయుడు వెళ్లిన సందర్భాలు ఉన్నాయని ఆయన అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, వైసిపి ప్రభుత్వం అన్న క్యాంటీన్ తీసేసినప్పుడు ప్రజలు, పార్టీ కార్యకర్తలు సహకారంతో అన్న క్యాంటీన్ కొనసాగించి పేదలకుఅన్నం పెట్టించారనినాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసి మంత్రిగా ఎంపిక కావటం ఈ జిల్లా ప్రజల అదృష్టమని రామ్మోహన్ నాయుడుఅన్నారు.

## మెగా డిఎస్‌సిపై హర్షం



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** మెగా డీఎస్సీఫైల్‌పై ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తొలిసంతకం చేయడం పట్లరాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారా యణ హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ గత ఐదు సంవత్సరాలుగా మెగా డీఎస్సీ కోసం విద్యార్థి సంఘాలు, తెలుగు యువత అనేకపోరాటాలు చేశామని,కానీ కనీసం ఉద్యోగా లుఇవ్వలేదనిఅన్నా రు.రాష్ట్ర ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ పై పెట్టడం చాలా సంతోషంగా ఉందని, తమ పోరాటానికి ఫలితం దక్కిందని లక్ష్మీనారాయణ అన్నారు.

# చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన 'కాపా '

**- రాష్ట్రంలో ప్రజా పాలన - అన్ని రంగాలలో నూజివీడు అభివృద్ధి**



**నూజివీడు,మేజర్ న్యూస్:** నూజివీడు నియోజకవర్గం నుండి ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి ని మంత్రిని చేసిన టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రావిచర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ భవన్లో గురువారం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రిగా కొలుసు పార్థసారథి పదవీ ప్రమాణ స్వీకారం చేసిన ఆనంద సందర్భాన్ని పురస్కరించుకుని కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తొలిసారిగా నూజివీడుకు మంత్రి పదవి దక్కిందని,ఫలితంగా నూజివీడు ప్రాంతం అన్ని రంగాలలో శరవేగంతో అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేయడం ప్రత్యేకంగా యువతను ప్రోత్సహించడమేనని అన్నారు. అదేవిధంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ, పేద ప్రజలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ లను పునర్ ప్రారంభించే విధంగా సంతకాలు చేశారని అన్నారు. వృద్ధుల పెన్షన్ గత ప్రభుత్వం విడతల వారీగా 1000 రూపాయలు పెంచితే, చంద్రబాబు పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఈ పెన్షన్ 4000 రూపాయలు పెంచుతూ సంతకం చేశారని కాపా శ్రీనివాస్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పురపాలక సంఘం ప్రతిపక్ష నాయకులు చెరుకూరి దుర్గాప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కినేని చందు,పామర్తి నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కృషి





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**ఇతరయూనియన్‌సభ్యుల సహకారంతో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగ సురేష్ తెలిపారు. గురువారం తాడేపల్లిగూడెం విచ్చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే శ్రీనివాస్ లను మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా వారికి జర్నలిస్టుల సమస్యలను విన్నవించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగ సురేష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు సొంత ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం, పిల్లల స్కూల్ ఫీజుల్లో 50 శాతం రాయితీ వంటి సమస్యలు పరిష్కారానికి వారు సానుకూలంగా స్పందించారన్నారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు మాట్లాడుతూ ఎంతోకాలంగా జర్నలిస్టుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి మైలవరపు రవికిరణ్, ప్రెస్ క్లబ్ కోశాధికారి శీలి రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సరిపల్లి కుమార్ రాజు,సభ్యులు గోపి,బాల బాలాజీ, లక్ష్మయ్య, ఆదినారాయణ, శివ, బాలాజీ, చిన్న, అయితం ప్రసాద్, కృష్ణ, మణి,గారపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## మంత్రి పార్ధసారధికి ఘన స్వాగతం పలికిన ఎంపి,ఎమ్మెల్యేలు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రివర్గంలో ఏలూరు జిల్లా నుంచి మంత్రిగా ఎన్నికైన నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్ధసారధి గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి మొట్ట మొదటి సారిగా విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం లభించింది.ఏలూరుజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ,ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్,ఏలూరుశాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతలపూడీ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్,ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు,మాజీ మంత్రి మరడాని రంగారావు,మాజీ శాసనసభ్యులు ఘంతా మురళీకృష్ణ,ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు,వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం,జనసేన,బీజేపీ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పార్ధసారధిని సత్కరించిన కాపు సంక్షేమ సేవా సంఘం



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా ఏలూరు విచ్చేసిన కొలుసు పార్థసారధి ని పులి శ్రీరాములు. సారధ్యంలోని కాపుసంక్షేమ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలసి పట్టు కండువాతో సత్కరించారు. తొలుతఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మంత్రికి పులి శ్రీరాములు బృందాన్ని పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు వాసా రాజు,నాయకులు మోటేపల్లి చంద్రశేఖర్,పూజారి నిరంజన్,లింగిశెట్టి శశికుమార్,కురెళ్ళ భాస్కర్,రావూరిమోహన్, నిమ్మల జ్యోతికుమార్, దుర్గానాయుడు, సాయి,తూతా హరి నాగరాజు, పట్టపు పవన్ కుమార్,గొడవర్తి నవీన్ కుమార్,కాకర్ల శ్రీనివాస్,దండిపాటి జగన్మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
శుక్రవారం
14 జూన్ 2024


# విద్య ద్వారానే ప్రతి విద్యార్థికి పరిపూర్ణ జ్ఞానం



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక టైటాస్ నగర్‌లోని ఐసిఎం ఎలిమెంటరీ పాఠశాల నందు పున :ప్రారంభ సందర్భంగా విద్యార్థులకు స్వాగతం పలుకుతూ మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు మేతర అజయ్ బాబు అధ్యక్షతన విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ చదువు పేదరికానికి అడ్డు కాదని,ప్రతిభ ఉంటే ఎంత స్థాయి కన్నా ఎదుగుతారని, విద్య ద్వారానే ప్రతి వ్యక్తి పరిపూర్ణ జ్ఞానం పొంది ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని,ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని ఇష్టపూర్వకంగా చదవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకములు, చాక్లెట్స్ అందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మురళి, రాగోలు రామారావు, తనుష్ రాయ్, టైటాస్, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవి మాతా ఆలయంలో సూర్యనారాయణ స్వామికి పూజలు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో జేష్ఠ మాసం సప్తమి గురువారం పురస్కరించుకొని సూర్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా విగ్నేశ్వర పూజ అనంతరం స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు, ఫల రసాలతో విశేషాలు ఆలయ పురోహితులు సత్యనారాయణ శర్మ తరుణ్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందర్రావు దంపతులు పూర్వాధ్యక్షుల పేరూరు కాశి దంపతులు ఆలయ కార్యదర్శి ఆలపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఫీల్డ్ వర్క్ చేయడంలో సచివాలయాల అమీనిటీస్ నిర్లక్ష్యం





**- కమిషనర్ వెంకటకృష్ణ ,కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్**

**ఏలూరు,మేజర్ న్యూస్:** సచివాలయల అమీనిటీస్ సెక్రటరీలు వాళ్ల పరిధిలో ఫీల్డ్ వర్క్ చేయకపోవడం కారణంగా ప్రజలకు కావలసిన మౌలిక సౌకర్యాలను కల్పించలేకపోతున్నామని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ అన్నారు. గురువారం మధ్యాహ్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పాత కౌన్సిల్ హాల్ లో జరిగిన 79 సచివాలయల అమీనిటీస్ సెక్రటరీల ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులుతో రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు,కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు కావలసిన మౌలిక సౌకర్యాలు మంచినీటి సరఫరా,రోడ్లు మంచిగా ఉండడం,అర్హులకు నూతన ఇల్లు,మరుగుదొడ్లనిర్మాణాలకిఆన్లైన్‌ప్రక్రియ చేయడం,వీధిలైట్లు నిర్వహణ, పాఠశాలల నూతన గదులు నిర్మాణాలు. మౌలిక వసతులు కల్పించడం,పార్కులు నిర్వహణ,విపత్తులు సంభవించినప్పుడు బాధితులకు కనీస అవసరాలు తీర్చే సౌకర్యాలు కల్పించడం మొదలగు బాధ్యతలు. అమీనిటీసెక్రటరీలపై ఉందన్నారు, అయితే సెక్రటరీలు ఫీల్డ్ వర్క్ చేయకుండా అలసత్వం వహిస్తు లబ్ధిదారులకు ఆన్లైన్ చేయడం వంటి సేవలు సక్రమంగా వేయడం లేదని లబ్ధిదారుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఇప్పటి నుంచైనా అందరూ ఫీల్డ్ వర్క్ చేసి సమస్యలను గుర్తించి పై అధికారుల దృష్టికితీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలోఅదనపు కమిషనర్ జి చంద్రయ్య, ఇంచార్జ్ ఎం.ఈ కొండలరావు, ఏఈలు, సచివాలయ కమిటీ సెక్రటరీలు, పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పంటల షాప్ ప్రారంభం



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగిరిపల్లిలో గురువారం ప్రకృతి వ్యవసాయంతో పండించే పంటల అమ్మకం దుకాణంను జిల్లా డీపీఎం ప్రారంభించారు.ఈ సందర్భంగా డి పి ఎం మాట్లాడుతూ,జిల్లా స్టాప్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంతో పండించిన బెల్లమ్, పసుపు, కారం, రెడ్ రైస్, బ్లాక్ రైస్, ఆర్ఎన్ఆర్ రైస్,వేరుశనగ గుళ్ళు, పలురకాలు పచ్చళ్ళు పలురకాల ఆకుకూరలు, కూరగాయలు తదితర పంటలు ఇక్కడ దొరుకుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో,ఎంపిడివో అబ్దుల్ సలామ్,డీటీ పవన్ కుమార్ వివిధ శాఖల అధికా రులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక జి.వి.ఎస్.వి.ఆర్.ఎం.మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు పానకాల రాయ రామ మోహన్ క్లబ్ సేవా సంస్థ వారు విద్యార్థులుకు నోట్ బుక్స్. పెన్స్ .పెన్సిల్స్ బిస్కట్లు అందజేశారు. ఈ సందర్భంగా పాలకొల్లు మండల విద్యాశాఖ అధికారి 2 మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ అలవర్చుకునీ. దాతలు ఇస్తున్న వనరులును సద్వినియోగం చేసుకుని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గాదె వీర వెంకట సత్యనారాయణ. సెక్రటరీ మామిడి బాబు. కోశాధికారి చోడిశెట్టి జ్ఞాన శంకర్ . ఎమ్మెస్ కోఆర్డినేటర్ పి జనార్ధన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

# యువతకు ఉచిత శిక్షణ

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి. యల్.టి.సి సహాయ సంచాలకులు ఎస్. ఉగాది రవి ఒక ప్రకటనలో తెలిపారు ప్రధానమంత్రి కౌశల్ వికాశ్ యోజన క్రింద ఫీల్డ్ టెక్నీషియన్-ఎయిర్ కండిషనర్ కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులని ఆయన తెలిపారు. చివరి తేదీ 20 అని తెలిపారు. వివరాలకు: 9493482414. నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

## నేడు శనివారపు

## పేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు మండలం , డి3 - ఏలూరు సెక్షన్ పరిధి లో ఉన్న 33/11కెవి శనివారపు పేట సబ్ స్టేషన్ పరిధిలో 14వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకువిద్యుత్‌సరఫరా నిలిపివేయబడు తుంది. 11కెవి విద్యానగర్, ఆదర్శనగర్, శ్రీనివాసనగర్, సారధి ఫంక్షన్ హాల్, అన్నే వెంకటేశ్వరరావు కాలనీ, బెనీలా చర్చ్ ఏరియాలలో, చెట్ల కొమ్మలు తొలగింపు,లైన్లకు మరమ్మతు చేయబడుతుంది. ఈ దృష్ట్యా. విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.పి.బి నటరాజన్ తెలిపారు.

# వ్యవసాయ డిప్లమో కోర్సుల కొరకు నోటిఫికేషన్ విడుదల



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహించే వ్యవసాయ డిప్లమో కోర్సుల కొరకు నోటిఫికేషన్ విడుదలైందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు ఎ.డి.ఆర్. వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా.డి. శ్రీనివాస్ తెలిపారు. ఈ కోర్సు కొరకు దరఖాస్తు చేయుటకు పదో తరగతి పాసైనవారితో పాటు ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా అర్హు లేనని తెలిపారు. అభ్యర్థులు 31 ఆగస్టు 2023 నాటికి 15-22 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలన్నారు. 31 ఆగస్టు 2002 నుంచి 31 ఆగస్టు 2009 లోపు జన్మించి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివిన వారికి, మున్సిపల్ పరిధిలో చదివిన వారికి మధ్య 75:25 నిష్పత్తిలో సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవటానికి జూన్ 1 వ తేదీ నుండి జూన్ 20 వ తేదీ వరకు ఆవకాశం ఉందని తెలిపారు. సీట్ల కేటాయింపు విద్యార్థి పదవ తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగానే జరుగుతుందనీ, ఏ విధమైన ప్రవేశ పరీక్షా నిర్వహించటం లేదనీ తెలిపారు. మరిన్ని వివరాలకువిశ్వవిద్యాలయంవెబ్ సైట్ %ఽఽఽ.ఖఅస్త్రతీఖబ.ఖఽ.ఱఅ% ను వీక్షించ వలసిందిగా కోరారు. స్థానికులు ఏవైనా సందేహాలుంటే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు లేదా వ్యవసాయ పాలిటెక్నిక్, మారుటేరు లో సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ని 08814 297297 నంబరులో కార్యాలయ వేళలలో సంప్రదించాలని తెలిపారు

# కాపు సంక్షేమ ఏలూరు జిల్లా అధ్యక్షునిగా నిరంజన్



**ఏలూరు,మేజర్ న్యూస్:** కాపుసంక్షేమ సేవా సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షునిగా ప్రముఖ ఆక్వా రైతు పూజారి నిరంజన్ నియమితులైనారు.ఈమేరకు రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీరాములు ఉత్వర్వులు జారీ చేశారు. గతంలో ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా విశేష సేవలందించిన నిరంజన్ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా సేవలందిస్తున్నారు.ఊసందర్భంగా పులి శ్రీరాములు మాట్లాడుతూ సంస్థ ఆశయాలకు అనుగుణంగా కాపుల ఐక్యతకుకృషి చేయాలన్నారు.త్వరలోనే జిల్లా లోని అన్ని నియోజకవర్గాల, మండలాల,గ్రామ కమిటీలను నియమిస్తామన్నారు.

# ఏలూరు ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణా కార్యక్రమం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,ఏలూరు నందు గురువారం జిల్లా లోని వైద్యాధికారులకు,యం.యల్.హెచ్.పి లకు,ఎ.యన్.యం.లకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణా కార్యక్రమం ఏలూరు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.యస్.శర్మిష్ట ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్.మోహన క్రిష్ణ ప్రారంభించారు.ఈ శిక్షణా కార్యక్రమం జూన్ 13వ తేదీ నుండి విడతల వారిగా జూలై 3వ తేదివరకుఏలూరు జిల్లా నందు జరుగుతుంది అని తెలియ పరిచారు. గ్రామాలలో ఎ.యన్.యం.లు, యం.యల్.హెచ్.పి లద్వారా క్యాన్సర్ సర్వే నిర్వహించి అనుమానిత కేసులను దగ్గరలోని సామాజిక ఆరోగ్య కేంద్రములకు ,ఏరియా ఆసుపత్రులకు,వైద్య కళాశాలలకు రిఫర్ చేసి పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి డాక్టర్ యం.నాగేశ్వరరావు,ఎన్‌సిడి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కె.నరేంద్ర క్రిష్ణ పాల్గొన్నారు.

# శిశు గృహను సందర్శించిన బాలల హక్కుల కమిషన్ సభ్యులు

**- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సహకారం భేష్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక విద్యానగర్‌లో మహిళభివృది శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశు గృహను రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ జంగం రాజేంద్ర ప్రసాద్,చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ నోడల్ అధికారి జె.దుర్గా ప్రసాద్ కలిసి సందర్శించారు. ప్రస్తుతం శిశు గృహలో ఆశ్రయం పొందుచున్న 8 మంది చిన్నారులు వ్యక్తిగత వివరాలను విచారణ చేసి దత్తతకు అర్హులైన బాలలకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సిడబ్ల్యుసి సభ్యులు జారీ చేయవలసిన లిగ్గల్లీ ఫ్రీ ఫర్ ఎడప్షన్ ఆర్డర్ నూ వెంటనే ఇవ్వవలసినదిగా సిడబ్ల్యుసి వారిని ఆదేశించారు. బాలల కు అందిస్తున్న సేవలను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేశ్ అందిస్తున్న సహాయ సహకారము లు రాష్ట్రంలో మరి ఏ ఇతర జిల్లాల లోనూ లేని విధంగా ఇక్కడి శిశుగృహ నీ అభివృద్ధి చేయటం పట్ల కమీషన్ తరుపున అభినందనలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సి హెచ్.సూర్య చక్ర వేణి,శిశు గృహ మేనేజర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# యంపి మహేశ్ యాదవ్‌ను సత్కరించిన కాపు సంక్షేమ సంఘం



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేశ్ యాదవ్ ను పులి శ్రీరాములు సారధ్యంలోని కాపు సంక్షేమ సేవా సంఘం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా యంపి మహేశ్ యాదవ్ మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన అందరికీ దన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలోఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ అద్యక్షులు వాసారాజు,నాయకులు మోటేపల్లి చంద్రశేఖర్,లింగిశెట్టి శశికుమార్,కురెళ్ళభాస్కర్,రావూరి మోహన్, నిమ్మల జ్యోతికుమార్,దుర్గానాయుడు,సాయి,తూతాహరి నాగరాజు, పట్టపు పవన్‌కుమార్,గొడవర్తి నవీన్ కుమార్,కాకర్ల శ్రీనివాస్, దండిపాటి జగన్మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి సేవలో ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు స్థానిక ఆదివారంపేటలో వేంచేసియున్న శ్రీ సాయి ప్రేమ మందిరాన్ని గురువారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్య(చంటి) కుటుంబ సమేతంగా ఆలయాని సందర్శించారు.ఆయనకు ముందుగా మందిరం అధ్యక్షులు ఇసుకపల్లి తాతారావు ఐ.టి.ఆర్ పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.ఆలయ మండపంలో అర్చకులు,పండితులు ఆయనకు దుశాలులతో వేదమంత్రాలతో ఆశీర్వచనం పలకగా ఆలయ సాయి సేవకులు బాబా జ్ఞాపికను, ప్రసాదాలను అందజేశారు. బడేటి చంటి మాట్లాడుతూ ఇసుకపల్లి తాతరావువారి భక్తబృందం ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయాని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ దేవాలయానికి వెనక ఉన్న ఖాళీ స్థలాన్ని అన్న సమారాధనకు ఉపయోగపడేలాగా తగు ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సాయి భక్తుల అన్న సమారాధనలో పాల్గొన్నారు.

# శంకర మఠంలో లోక కళ్యాణార్థం శ్రీరుద్రయాగం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్‌లో శంకరమఠంలో వేంచేసి ఉన్న ఉమా చంద్రమౌళీశ్వర స్వామి సర్వ మంగళ అమ్మవారి దేవస్థానం నందు పవిత్రోత్సవాలు, శ్రీ రుద్రయాగం సందర్భంగా శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి వారికి విశేష అర్చనలు జరిగాయి. స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకములు జరిగాయి. అమ్మవారికి విశేష కుంకు మార్చనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. 5 రోజులు జరిగే ఈ మహారుద్రయాగ క్రతువులో 20 మంది పాల్గొన్నారు. ప్రతీరోజ శతరుద్రీయం పారాయణ, రుద్రహవనం, సుందరకాండ కార్యక్రమాలు జరుగుతాయి. 17వ తేదీన సమారాధన జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దీక్షాదంపతులు ప్రయాగకిషోరు దంపతులు , జ్యోశ్యులు పాండురంగశాస్త్రి దంపతులు దీక్షాదంపతులుగా ఉన్నారు.

# వివాహ వేడుకలో వ్యక్తిపై దాడి ఐదుగురుపై కేసు నమోదు



**మొగల్తూరు, మేజర్‌న్యూస్:** వివాహ వేడుకలో ఒక వ్యక్తిని కొట్టి గాయపరిచిన సంఘటనలో ఐదుగురుపై కేసు నమోదు చేశామని మొగల్తూరు ఎస్సై ఎస్ఐ కె.వెంకటరమణ తెలిపారు. ఈ సంఘటన సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మొగల్తూరు మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన తాడి రవికుమార్ ను అదే గ్రామానికి చెందిన నేతల యేసు రాజు, సూర్యారావు, మైలాబత్తుల శేఖర్ , ప్రవీణ్, బూసి షడ్రిక్ లు కొట్టి గాయపరిచారన్నారు.దీంతో బాధితుడుని నరసాపురం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారని,అక్కడి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.ఈసంఘటనపై సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్నట్లు రాజకీయ పార్టీలకు ఏ విధమైన సంబంధం లేదని ఎస్సై తెలిపారు.

# క్యాన్సర్ రోగులకు మెరుగైన వైద్య సేవలపై శిక్షణ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో వివిధ రకార క్యాన్సర్ రోగులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా వైద్యాధికారులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా డిఎం అండ్ హెచ్ఓ సి.జమల్ భాష పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో గురువారం ఏజెన్సీలోని 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు, యం.యల్.హెచ్.పి. లతో వివిధ రకాలైన క్యాన్సర్ వ్యాధులను గుర్తించే విధంగా డిఎంహెచ్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్‌వో జమల్ భాష మాట్లాడుతూ క్యాన్సర్ హెడ్స్ ఆన్ ట్రైనింగ్ ద్వారా వివిధ రకాల క్యాన్సర్ రోగులను గుర్తించి, ఆయా వ్యాధులకు వైద్య సేవలు అందించే విధంగా మూడు బ్యాచులుగా విభజించి తొమ్మిది రోజులపాటు వైద్యాధికారులకు, యం. యల్ హెచ్ పీ లకు శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు. ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు మొదటి బ్యాచ్ కి, 18 వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెండో బ్యాచ్ కి, 24 వ తేదీ నుండి ఈనెల 26వ తేదీ వరకు మూడో బ్యాచ్‌కి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఒక్కొక్క బ్యాచ్ కి మూడు రోజులపాటు క్యాన్సర్ బాధితులను గుర్తించే విధంగా సంబంధిత అధికారులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ శిక్షణలో షుగరు, గుండె వ్యాధులకు సంబంధించిన రోగులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని క్యాన్సర్, షుగర్, గుండె వ్యాధులతొ బాధపడుతున్న రోగులను గుర్తించి ముందుగా వైద్య పరీక్షలు చేసి ఆయా వ్యాధులకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఏజెన్సీ ప్రాంతంలోని క్యాన్సర్, షుగర్, గుండె వ్యాధులు నిర్మూలించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తొమ్మిది రోజులపాటు వైద్యాధికారులు రమణారావు, జి. దిశాజ్ మూడు బ్యాచ్‌లకు తొమ్మిది రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఎం అండ్ హెచ్ఓ జి.శిరీష, యం.పి.హెచ్.ఓ.పీటర్,రత్నప్రసాద్, వైద్యాధికారులు, ఎం.ఎల్.హెచ్.పి. లు పాల్గొన్నారు.

# ఎంపిడివోగా జి.వి. సరోవర్ భాద్యతలు

**అంబాజీపేట, మేజర్‌న్యూస్ :** మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.వి.సరోవర్‌గురువారంఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అల్లవరం ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తూ అంబాజీపేట బదిలీపై వచ్చారు. ఇక్కడ ఇన్ చార్జి ఎంపీడీవోగా కె.వరలక్ష్మివిధులు నిర్వహించారు. ఈసందర్భంగాఎంపీడీఓమాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.